---

తూర్పు పడమర ఎదురెదురూ నింగీ నేలా ఎదురెదురూ

కలియని దిక్కులు కలవవనీ తెలిసి ఆరాటం దేనికనీ

ఈ ప్రశ్నకు బదులేదీ ఈ సృష్టికి మొదలేదీ || తూర్పు పడమర ||

తూర్పున ఉదయించే సూర్యుడు పడమర నిదురించును

పడమట నిదురించే సూర్యుడే తూర్పున ఉదయించును.

ఆ తూర్పు పడమరకేమౌను ఈ పడమర తూర్పునకేమౌను

ఈ ప్రశ్నకు బదులేది ఈ సృష్టికి మొదలేదీ || తూర్పు పడమర ||

నింగిని సాగే నీలిమేఘం నేల ఒడిలో వర్షించును

నేలను కురిసే ఆ నీరే నింగిలో మేఘమై పయనించును.

ఈ నింగికి నేల ఏమౌను ఈ నేలకు నింగి ఏమౌను

ఈ ప్రశ్నకు బదులేది ఈ సృష్టికి మొదలేదీ || తూర్పు పడమర ||

వేయని నాటకరంగంపైన వ్రాయని నాటక మాడుతున్నాము

సూత్రధారికి పాత్రధారులకు తేడా తెలియక తిరుగుతున్నాము

నాటకమే ఒక జీవితమా జీవితమే ఒక నాటకమా

ఈ ప్రశ్నకు ఈ ప్రశ్నకు జీవితమే ఒక నాటకమయితే నాటకమే ఒక జీవితమయితే

పాత్రలు ఎక్కడ తిరిగినా సూత్రధారి ఎటు తిప్పినా

కథ ముగిసే లోగా కలవకుందురా ఆ సూత్రధారి తానే కలపకుండునా

విన్నవా ఇది విన్నావా సూర్యుడా ఉదయసూర్యుడా పడమటి దిక్కున ఉదయించాలని భ్రాంతి ఎందుకో

సృష్టికి ప్రతిసృష్టి చేసే దృష్టి మానుకో నిన్ను ఆశగా చూసే కనులకు కన్నీరే మిగిలించకు

ఇంకా ఇంకా రగిలించకు చంద్రుని చలువను పంచుకో నిన్నటి ఆశలు తెంచుకో

తూర్పు పడమర ఎదురెదురూ నింగీ నేలా ఎదురెదురూ

www.telugulyrics.org